తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
2 జులై 2025
పేజీలు : 10

వరదలు వస్తే యంత్రాంగం

# సన్నద్ధంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జులై 01 జనంసాక్షి**

జిల్లాలో అకస్మాత్తుగా వరదలు వస్తే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విపత్తు నిర్వహణపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలెక్టర్ ముందస్తు సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. 2009 సంవత్సరంలో వచ్చిన వరదలకు వనపర్తి జిల్లాలోని ఏఏ మండలాలలో ఏయే గ్రామాలు వరదలకు గురయ్యాయో వాటికి సంబంధించిన వివరాలు నది పరివాహక ప్రాంతంలో తీసుకోవలసిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని అమర్చింత, ఆత్మకూర్, చిన్నంబావి, కొత్తకోట, పెబ్బేర్ తదితర ప్రాంతాల్లో అధిక వర్షాలు, లేదా కర్ణాటక, మహారాష్ట్రలలో అధిక వర్షాల వల్ల కృష్ణా నది ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉంటుందని అందుకు అనుగుణంగా ఆయా మండలాల్లో లైన్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రజల, జంతువుల ప్రాణ నష్టం, జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత మండలంలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామ సిబ్బంది, రాజకీయ నాయకుల పేర్లు వారి ఫోన్ నెంబర్లతో జాబితా తయారు చేసుకుని అట్టి జాబితా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వద్ద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదం వచ్చినప్పుడు ఒకరినొకరు క్షణాల్లో సంప్రదింపులు చేసుకోని ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించడం, వారికి భోజనం, మంచినీరు, ఇతర మౌలిక వసతులు కల్పించే విధంగా ముందుగానే అన్ని సిద్ధం చేసి పెట్టుకోవాలని ఆదేశించారు. వరదలు వస్తాయి అని తెలిసినప్పుడు అధికారులు, సిబ్బంది ఎవరు సెలవుపై వెళ్ళడానికి వీలు లేదని అందరూ తమ కార్యాలయాల్లో, గ్రామాల్లో ఉపస్థితమై ఉండాలని ఆదేశించారు. వరదలు వస్తె రోడ్డు, వంతెనలు, కాజ్‌వేల నుండి మనుషులు, వాహనాలు దాటే ప్రయత్నంలో కొట్టుకోపోతారని, అలాంటి వంతెనలు, కాజ్ వే లను ముందే గుర్తించి ప్రమాదానికి ముందే సిబ్బందిని పెట్టీ రోడ్డు, వంతెనలు దాటకుండా హెచ్చరిక ఫ్లెక్సీలు పెట్టడం, కంప తారుతో మూసీ వేయడం వంటివి చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లను మాట్లాడి సిద్ధంగా పెట్టుకోవడం, కలెక్టరేట్‌తో పాటు మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవడం, 24/7 సిబ్బందిని నియమించడం వంటి ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని ఆదేశించారు. వరదలు వచ్చి పోయాక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని అందువల్ల ప్రాంతాలను శుభ్రం చేయించడం, బ్లీచింగ్ చేయడం, వైద్య సహాయాలు చేయడం వంటివి పకడ్బందీగా జరగాలన్నారు. అవసరమైన మందులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. మండల తహాసిల్దార్లు పోలీస్ అధికారులు

# 31 వరకు పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ డి. జానకి



**జడ్చర్ల, జులై 1 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జులై 1 నుండి 31 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ డి. జానకి పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ జూలై నెలలో 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు చేయరాదని, నిషేదిత ఆయుధాలు కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధాలు వాడరాదని, ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లు, జన సమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం, రాళ్ళను జమ చేయుట, ఆయుధాలను ధరించి సంచరించుట వంటివి నిషేధించడం జరిగిందని, లౌడ్ స్పీకర్లు, డీజే ఏర్పాటు చేయడం వంటివి నిషేధంలో ఉన్నందున నియమాలను ఎవరైనా ఉల్లంఘించిన శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జులై 31వ తేది వరకు అమ ల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్ల యితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపా రు.నిషేధం లో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలునిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి తెలిపారు.

# సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో జులై 01 జనంసాక్షి**

జులై 4వ తేదీన హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసి వేణుగోపాల్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్గం, ఏఐసీసీ నాయకులు టీపీసీసీ సీనియర్ నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులతో పాటు, పార్టీ పదవుల ఆశించి ఇటీవల నూతనంగా దరఖాస్తు చేసుకున్న జిల్లా అధ్యక్షులు, మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు సైతం హాజరవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# పగడ్బందీగా మెనూ అమలు చేయాలి

- విద్యార్థుల భద్రతకు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలతోనే సాధ్యం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- వసతి గృహాలు పరిశుభ్రంగా ఉండాలి
- విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించిన కలెక్టర్



**టేక్మాల్, జులై 1 (జనం సాక్షి) :** మెనూ పగడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థుల భద్రతకు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలతోనే సాధ్యం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా టేక్మాల్ మండలం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతిగృహాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగది, మరుగుదొడ్లను, విద్యార్థులు నిద్రించే రూమ్లను, పరిశీలించిన అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువును పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని సూచించారు. ముందుగా విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే మెనూ పగడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుంది చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ గృహాన్ని పరిశీలించారు. తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించి తీసుకున్న దరఖాస్తుల ఆన్లైన్ మాడ్యూల్ పరిశీలించారు. తహసిల్దార్ తులసిరాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్ఎస్‌సి టాపర్ మహేశ్వరికి ఘన సన్మానం

**కృష్ణ, జులై 1 (జనం సాక్షి):**
పదోతరగతి ఫలితాల్లో కృష్ణ మండల టాపర్‌గా నిలిచిన జెడ్పిహెచ్ఎస్ కున్సి పాఠశాల విద్యార్థినీ కె. మహేశ్వరిని విలేజెస్ ఇన్ పార్టిసిపేషన్ (వి.ఐ.పి) సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నారాయణ పేట యస్. ఆర్. గార్డెన్‌లో ఘనంగా సన్మానించారు. ప్రోత్సాహకంగా విద్యార్థిని కి పై చదువుల కోసం 25 వేల ఆర్థిక సహాయం, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వస్త్రాలు, మొక్కలు అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్గంగ్వార్, జిల్లా విద్యాధికారి గోవిందరాజు విఐపి ప్రతినిధులు మనోహర్ రెడ్డి, నాగేంద్ర స్వామి, టీకే శర్మ హాజరై మహేశ్వరినీ అభినందించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బీ. సంతోషి ఉపాధ్యాయులు నరేందర్, భారతి కూడా పాల్గొని విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు మహాదేవప్ప, శరణమ్మ, వార్డు సభ్యులు బీజేపీ నాయ కులు కే. బాలరాజు, మాళప్ప , తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి చదివి మహేశ్వరి వంటి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం స్ఫూర్తిదాయకం అన్నారు.

## లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి కృషితో ఇండ్లు మంజూరు

**మానవపాడు, జులై 1 (జనం సాక్షి)**
మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామంలో ఎస్సీ, బిసి కాలనిలో ఉన్న కొంతమందికి ఉన్నదానికి ఖాళీ స్థలం ఉన్న ఇండ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉంటు సరైన ఇండ్లు లేక ఉన్న ఇండ్లు వర్ష ప్రభావం వల్ల పడిపోయి నిశ్చాయాస్థితిలో ఉన్న కొంత మంది నిరుపేద కుటుంబాలలో జీవించే పేద ప్రజలు ఇదే గ్రామంలో ఉన్న బిఆర్ఎస్ నాయకుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డికి తాము పడుతున్న సమస్యలు తెలుపగా.. వెంటనే స్పందించి నిరుపేద ప్రజా సమస్యలు విన్న లక్కిరెడ్డి కర్ణసింహ.. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితో ఎమ్మెల్యే విజయుడుతో మాట్లాడి.. ఎమ్మెల్యే కోట కింద జల్లాపురం గ్రామంలో ఉన్న 9మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు రావడంతో గృహ లబ్ధిదారులు ఆనందంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం గృహ లబ్ధిదారుల ఖాళీ ఇండ్ల స్థలాలను ప్రభుత్వ అధికారులు పరిశీలించారు. గ్రామ పంచాయతీ శ్రీధర్ రెడ్డి, షక్రియనాయక్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి, శాంతకుమార్ మద్దిలేటి, బీచుపల్లి నాయుడు పాల్గొన్నారు.



# సమిష్టి భాగస్వామ్యంతోనే, విద్యా భరోసా

**కృష్ణ, జులై 1 (జనం సాక్షి)**
ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రుల సమిష్టి భాగస్వామ్యమే విద్యా భరోసా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ అన్నారు. మంగళవారం ముడుమాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మేగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో బడి బాటలో చేరిన విద్యార్థుల సంఖ్య, గత సంవత్సరం పాఠశాలలో జరిగిన అభివృద్ధి, ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు చదువుల పండుగ ఫలాలు, గ్రామస్తుల, పూర్వ విద్యార్థుల, స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహాకారాలను వినరించారు. ఈ సంవత్సరం నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ రిజల్ట్ అన్న గ్రామస్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో కూలంకషంగా చర్చించారు. అలాగే వారి సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం ఒక ప్రత్యేక అంజేడాతో ఉపాధ్యాయు ల,విద్యార్థుల, తల్లిదండ్రుల పూర్తిగా భాగస్వాములను చేస్తు తీసుకువచ్చిన విద్యా భరోసా కార్యక్రమం గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లి దండ్రులంతా పూర్తిగా మద్దతు తెలుపుతూ ముక్తకంఠంతో సహరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీటియం సేవా ఫౌండేషన్ అధినేత బి తిమ్మయ్యకి డాక్టరేట్ వచ్చిన శుభసందర్భం పురస్క రించుకొని వారిని గ్రామ ప్రజలు, అతిథులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యా యులు భారతి, రవికుమార్, ఆస్మానిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, పీఈటీ యండి సోఫీ, వాలంటీర్లు శివలీల,శిరీష,బిటియం ఫౌండేషన్ అధినేత డాక్టర్ బి తిమ్మయ్య,రంగనాథ ఫర్టిలై జర్స్ ఓవర్ వాకిటి భీమశంకర్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, బిజెపి యువ నాయకు లు దండు రాఘవేంద్ర, కాంగ్రె స్ యువ నాయకుడు కాద్రు తమ్మప్ప, వై కృష్ణయ్య, మజీద్,గుడి అంజనేయులు,సాదు శివప్ప, ఏల్పేటిశ్రీనివాస్, కాద్రు అంజనేయులు, వెంకటేష్ గౌడ్ గ్రామ ప్రజలు,పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు నిర్వహిద్దాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట పట్టణం లోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో ఈనెల 10న గురు పూర్ణిమ ఉత్సవాలను ఘనంగా నిర్వహిదామని ఆలయ కమిటి సభ్యులు నిర్ణయించారు. ఈసందర్భంగా మంగళ వారం మఠంలో గురు పూర్ణిమ వేడుకలకు సంబంది ంచిన కరపత్రం ఆవిష్కరించారు. 9వ తేది ఉదయం 6గంటలనుండి గురు చరిత్ర పారాయణం 10వ తేది ఉదయం రుద్రాభిషేకం, బిల్వా ర్చన,గురుపాదుక పూజ, మృత్యుంజయ గురు గాయత్రి మహాయజ్ఞం మధ్యాహ్నం 12గంటలకు పల్లకి సేవా అనంతరం మహా మంగళ హారతి అన్నప్రాసద వితరణ భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు గురు చరిత్ర పారాయణంలో పాల్గొనే భక్తులు 7013687745 నెంబర్‌ని సంప్రదించి పేర్లు నమోదు చేసుకో వాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

### మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**మక్తల్, జూలై 01 (జనంసాక్షి) :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పాడి, పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా, యువజన శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీకి 291 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సోమవారం వరకు దాదాపుగా అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసుకుని సంబంధిత అధికారులు ఆయా అవార్డుల నాయకుల సమక్షంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా తమకు ఎలాంటి ఇంటికి సంబంధించి లబ్ధి చేకూరలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని తిరిగి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పశుసంవర్ధక పాడి క్రీడా యోజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినందుకు జీవితాంతం తాము రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల నేతలు లబ్ధిదారులు మున్సిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## ఆటో డ్రైవర్స్ భారీ ర్యాలీ

**మద్దూరు జూలై 1 (జనం సాక్షి)**
ఆటో డ్రైవర్ సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ హామీ మేరకు 12వేలు అర్థిక భృతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మండల తహాసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేశారు. ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్స్ తీవ్ర నష్టపోతున్నారని, ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక భృతి అందివ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటోల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఆటో డ్రైవర్స్ ఉన్నారని అన్నారు. ఆర్టిఓ అధికారుల ,పోలీసు అధికారుల వేధింపులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపులను ఆపాలని అన్నారు. ఆటో డ్రైవర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. థర్డ్ పార్టీ ఫైనాన్ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రోజు మొత్తంగా కష్టపడ్డ 500 నుండి 600 వరకు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు ఇక ఆరోజు పోలీసుల కంట్లో పడి చలాన్ వేస్తే తీరని నష్టం ఏర్పడుతుందన్నారు. ఆర్టీఓ, పోలిస్ వేధింపులు ఆపాలని కోరారు. అంతకుముందు బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా రావులపల్లి రోడ్డు మీదుగా తాసిల్దార్ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు గోపాల్, రాములు మద్దతు తెలిపి మాట్లాడారు. సిఐటియు నాయకులు మహమ్మద్ అలీ, శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు సాధు మద్దత్తుగా మాట్లాడారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మద్దూరు తాసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ కు అందజేశారు. ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు మస్తాన్, కనకయ్య, సూరి, బస్వరాజ్, శివభాస్కర్, హన్మంతు, ఆరిఫ్, వ్యవసాయకార్మికసంఘం నాయకులు శివకుమార్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



# జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

## అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ప్ర విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో విలేజెస్ ఇన్ పార్టనర్ షిప్ (వీఐపీ) సంస్థ వారి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, పాఠశాల, తల్లిదండ్రులను ఏకం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. తెలుగు సబ్జెక్టులో మండల స్థాయిలో టాపర్గా నిలవడం చిన్న విషయం కాదన్నారు. మీరంతా మిగతా విద్యార్థులకు దిక్సూచి కావాలని సూచించారు. పెళ్లి విషయంలో తొందర పడకూడదని, ఉన్నత చదువులను కొనసాగించడానికి ప్రేరేపించాలని వారి తల్లిదండ్రులను కోరారు. బాలికా విద్యను ప్రోత్సహించే విధంగా కృషి చేయడం అభినందనీయమని విలేజెస్ ఇన్ పార్ట్నర్షిప్ సంస్థ వారిని ప్రశంసలతో ముంచెత్తారు. 2017 నుండి ఈ కార్యక్రమము ప్రారంభించి ఇప్పటివరకు 246 మంది విద్యార్థినిలను ప్రోత్సహించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలు మండల స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకున్న వారిని సన్మానించడం అభినందనీయమన్నారు. 5000 రూపాయల నగదు, ప్రశంసా పత్రం, బ్యాడ్జ్‌తో పాటు తల్లిదండ్రులకు వస్త్రాలను అందజేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమం భవిష్యత్తులో కూడా కొనసాగించాలని నిర్వాహకులను కోరారు. పాఠశాలకు నల్ల నేరేడు మొక్క, గ్రామ పంచాయతీకి ఉసిరికాయ మొక్క, విద్యార్థికి బిల్వ పత్రం మొక్కను అందజేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మోహన్ రెడ్డి, నాగేంద్ర స్వామి, ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మండల టాపర్ మనీషాకు ప్రోత్సాహక బహుమతి

**- 5 ఏళ్ల పాటు విఐపి సంస్థ నుంచి సహాయ సహకారాలు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** పట్టణంలోని యస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం జాజాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి 10 తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన సింగారం గ్రామానికి చెందిన విద్యార్థిని మనీషాకు విఐపి అనే స్వచ్ఛంద సంస్థ 5 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి ప్రదానం చేశారు. అలాగే మనీషా తల్లిదండ్రులకు దుస్తులతో పాటు మొక్కలను అందజేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మనోహర్ రెడ్డి, నాగేంద్రస్వామి మాట్లాడుతూ విద్యార్థిని మనీషాకు ఐదు సంవత్సరాల పాటు విద్యలో అన్ని విధాలుగా సహయ సహకారలు అందిస్తు ప్రోత్సాహిస్తామని తెలిపారు. మనీషా పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి లక్ష్యాన్ని చేరుకోవాలని అకాంక్షించారు. పలువురు విద్యార్థినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సిద్రామప్ప, బస్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్ష నియామకంలో పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలి

**- బిజెపి జిల్లా నాయకులు ఉరుకొండ రఘుబాబు**



**బిజినేపల్లి జులై 1 జనం సాక్షి :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి నియామకంలో బిజెపి పెద్దలు పున్నారాలోచించి నిర్ణయం తీసుకోవాలని, బీసీ నాయకుడికి అవకాశం ఇవ్వాలని బిజెపి కేంద్ర నాయకత్వాన్ని జిల్లా బిజెపి నాయకుడు కోరుకొండ రఘుబాబు కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావాలంటే బీసీ నాయకుల్ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమిస్తే రాష్ట్రంలోని బీసీలంతా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతారని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేని నాయకులను రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తే రాబోయే రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకులు పార్టీలో చాలామంది ఉన్నారని వారిలో పార్టీ కోసం అహర్నిషలు పాటుపడే వ్యక్తిని పార్టీ అధ్యక్షునిగా నియమించాలని ఆయన కోరారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు. ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన మొదలగు పథకాల సబ్యత్వ నమోదు కై మూడు నెలల జన్-సురక్ష కార్యక్రమం పై మంగళవారం ఉట్కూర్ తాసిల్దార్ ఆఫీసు ప్రాంగణనలో గ్రామ ప్రజల సమక్షంలో లాంఛనముగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ తాసిల్దార్,ఎంపీడీఓ, ఎస్బిఐ ఉట్కూర్ బ్రాంచ్ మేనేజర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, సీఎఫ్ఐటీం ఉట్కూర్ గ్రామవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్దేశించి లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ జన్-సురక్ష కార్యక్రమం మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని బ్యాంక్ బ్రాంచీల్లో అందుబాటులో ఉంటుందని జిల్లాల్లోని అన్ని గ్రమాల ప్రజలు ఈ అవకా శాన్నిసద్వినియోగించుకోవాలని కోరారు. పి ఎంజేడివై సున్నా బ్యాలెన్స్ ఖాతాలు తెరవడం, పిఎంఎస్‌బివై,పిఎంజేజేబివై, ఏపి వై2, కేవైడి అవసరమైన ఖాతాదా రులకు తిరిగి కేవైసి చేయడము, డిజిటల్/సైబర్ మోసలపై, వివిద కారణాల వల్ల చాలా కాలంగా క్లెయిమ్ చెయ్యని పొదుపు/ఫిక్సెడ్ ఖాతాలపై అవగాహన కల్పించారు. ఈ రోజే ఖాతా తెరుచుకోండనీ,జన్ సురక్ష ఇన్సూరెన్స్ పథకాలలో నమోదు చేసుకోవాలి దగ్గరలో ఉన్న బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించాలని తెలిపారు.

## కృష్ణ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కృష్ణ, జులై 1 (జనం సాక్షి):** ఎగువ కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణ నది తీర ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ మండల తహశీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కృష్ణ నది తీర ప్రాంతంలో పర్యటించి ప్రజలకు తగు సూచనలు చేశారు. తహశీల్దార్ వెంబడి సీనియర్ అసిస్టెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, పోలీస్‌లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సింగల్ విండో డైరెక్టర్



**వెల్దండ జులై 01 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన రేవల్లి రామచంద్రయ్య అనారోగ్యతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిమ్ముల తిరుపతిరెడ్డి, దర్గయ్య,రంగయ్య,రేవల్లి రాజు, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, పాల్గొన్నారు.



## శ్రీశైల సన్నిధిలో ఘనంగా సిద్ది వెంకట్ రాములు జన్మదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా బిజెపి కోశాధికారి సిద్ది వెంకట్ రాములు జన్మదిన వేడుకలు మంగళవారం శ్రీశైలం మల్లికార్జున స్వామి సన్నిధిలో పార్టీ నాయకులు, సన్నిహితులతో ఘనంగా జరుపుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వెంకట్ రాములు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దానపోల్ల కత లప్ప,శివరాయ,సన్నిహితులు రామ్ గోపాల్,మన్నె బాబు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్**



**మక్తల్, జూలై 01 (జనంసాక్షి) :** సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మక్తల్ మండలంలోని కర్ని పిహెచ్‌సి డాక్టర్ తిరుపతికి ఆశా వర్కర్లతో కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26, వేల రూపాయలు ఇవ్వాలని, ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ దేశవ్యాప్తంగా జులై 9న జరుగు సార్వత్రిక సమ్మెలో ఆశా కార్యకర్తలు పాల్గొంటారని వైద్య అధికారి తిరుపతికి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గోవిందమ్మ, యశోద, అమీనా బేగం, అనిత స్వప్న, ఇందిరమ్మ, రాధిక, ఆశ బి, తిరుపతమ్మ, బి అనిత, జి వెంకటమ్మ, ఏం రాధమ్మ, ఏ లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను సహకారం చేస్తున్న ప్రభుత్వం

**- పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** పేదల సొంత ఇంటి కలలను నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలరూపాయలు సహాయం అందిస్తూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం అన్నారు. మంగళవారం నారాయణ పేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు హౌజింగ్ పిడి శంకర్‌తో కలిసి మార్క్ అవుట్ ఇచ్చి ఇండ్ల నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పట్టణ పేదలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి సొంత భూమి ఉన్నవారికి మొదటి దశలో పట్టణానికి 400 ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేశారన్నారు. ఇండ్లు మంజూరైనా ప్రతి ఒక్కరు తప్పకుండా త్వరితగతిన ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. రాబోయే 4 ఏళ్లలో పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయటకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం నుండి ఒక్కో ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుక ను ఉచితంగా ఇవ్వడానికి అధికారులు త్వరలో చర్యలు తీసుకొంటున్నారని, ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇడ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి. మైనొద్దీన్,ఎండి.తకీ,షా హీన్ బేగం,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.





## పనులకు పాతరేసిన కాంగ్రెస్ : బీఆర్ఎస్

**వనపర్తి,జూలై01 (జనంసాక్షి):**
మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని, అందుకే త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని కోరుకునే బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు పలుస రమేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఓటేయాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం వనపర్తి పట్టణంలోని 5,20 మున్సిపల్ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ప్రజలను కలసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రమేశ్ గౌడ్ మాట్లాడుతూ గత 50 ఏండ్లుగా ఏ ఎమ్మెల్యే చేయని రీతిలో పట్టణ రోడ్ల విస్తరణను సాహసోపేతంగా చేశారని అన్నారు. ఇండ్లు ప్లాట్లు కోల్పోయిన బాధితులు తనకు వ్యతిరేకంగా ఓట్లేస్తారని తెలిసి కూడా 95 శాతం మంది ప్రజలకు మేలు జరుగుతుందని రోడ్ల విస్తరణను చేపట్టారని గుర్తు చేశారు. వనపర్తిని నూతన జిల్లాగా చేయించి అన్ని రంగాలను అభివృద్ధి చేసిన తమ నాయకుడు నిరంజన్ రెడ్డికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. పట్టణంలో జరిగిన రోడ్ల విస్తరణతో, చెరువుల పునరుద్ధరణ, పార్కుల సుందరీకరణ,విద్యా వైద్యం కోసం ఏర్పాటు చేసిన సంస్థలతో అభివృద్ధితో పాటు సుందరంగా తయారు అయ్యిందని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు మరోసారి కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్,రమేష్ నాయక్, స్టార్ రహీమ్,గులాం ఖాదర్ ఖాన్, సూర్యవంశం గిరి,జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్,వార్డ్ అధ్యక్షులు రవి కుమార్,చంద్రయ్య, సయ్యద్ జహంగీర్, ఎర్ర శ్రీనివాసులు,సునీల్ వాల్మీకి,బొడ్డుపల్లి సతీష్, నందిమల్ల రమేష్, తిరుపతయ్య, ప్రేమ్ కుమార్, ఎ.కె. పాషా, బెంగాలీ రఘు,మునికుమార్, గోకం శివ,రామస్వామి,రామ్ చంద్రయ్య,మహిళా అధ్యక్షురాలు నాగమ్మ,నల్లవత్తుల వెంకట్ ఉందేకోటి కృష్ణ, తోట శ్రీను,జావేద్,జానకి రామ్,ఆంజనేయులు,బోయ లక్ష్మీ,షాహిన్,షాహిద్, దేవమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్ కౌన్సిలింగ్ ధృవపత్రాల పరిశీలన

**- కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు**

**బిజినేపల్లి జూలై 1 జనం సాక్షి :**
ఎప్ సెట్ 2025 కౌన్సిలింగ్ ప్రవేశాలకు ధృవపత్రాల పరిశీలన మంగళవారం ప్రారంభమైట్లు బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) ప్రిన్సిపల్ కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, ఎప్ సెట్ –2025లో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ 4 వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ లో లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, ఫైనల్ వెరిఫికేషన్ ఆఫీసర్ శివ దొడ్ల, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ నాగలింగం, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మనోజ్ కుమార్, ఫ్లో కంట్రోల్ ఆఫీసర్ యాదగిరి, సపోర్టింగ్ స్టాఫ్ బాలస్వామి, నగేష్,కురుమయ్య, అక్బర్ తదితరులు ఉన్నారు.



# తాండాల్లో పూర్తయిన ఒకేఒక్క గ్రామ పంచాయతీ

**రాజాపూర్, జులై1(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తాండాలను ప్రత్యేక గ్రామపంచాయితిలు ఏర్పాటు చేసిన తర్వాత నూతన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మాణం చేయడానికి, గత ప్రభుత్వం చేసిన కృషిలో కొన్ని భవనాలు పూర్తి కావడం,మరికొన్ని సగంలో ఆగిపోవడం, కొన్ని చోట్ల అద్దె భవనాల్లో కొనసాగడం జరుగుతుంది. రాజాపూర్ మండల పరిధిలో పూర్తిగా గిరిజన తాండాలు బిబినగర్,కొర్రతాండా, సింగమ్మ గూడ తాండ, మొత్కులకుంట తాండ, నాన్ చెరువు తాండాల, పలుగు గుట్ట తాండాలు ఉండగా ఒకేఒక్క సింగమ్మ గూడ తాండలో మాత్రమే గ్రామపంచాయితి భవనం పూర్తి అయింది. మిగతా కొన్ని తాండాలకు మాంజూరు అయినా నిర్మాణం చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో, నిర్మాణాలు జరగడం లేదు, కుత్నేపల్లి, నర్సింగ్ తాండాల్లో పూర్తి అయినవి కానీ ఇవి పూర్తి గిరిజన గ్రామపంచాయితిలు కావు. ఆగ్రహం పొట్లపల్లి గ్రామంలో సగంలోనే నిలిచిన పంచాయతీ భవన నిర్మాణం. గతంలో నిర్మించిన కాంట్రాక్టర్ తనకు వచ్చిన ఖర్చు కంటే బిల్లు తక్కువగా రావడంతో, మళ్లీ ఫండ్ వచ్చినా తాను మందుకు రాకపోవడంతో, మరెవరూ లేక అలాగే ఆగిపోయింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా




గ్రామాల్లో పూర్తిస్థాయిలో గ్రామపంచాయితి భవనాలు కూడా పూర్తిగా నిర్మాణం లేక పోవడం, వాటిని నిర్మాణం చేపట్టడానికి గ్రామాల్లో ఎవరు ముందుకు రాకపోవడం అంటే మన ప్రభుత్వాలపై నమ్మకం లేదనా ! మరి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లుగా పోటీల్లో ఉండే వారికి గ్రామాల అభివృద్ధిపై అవగాహన ఉంటుందా.. లేక గతంలో ఉన్నవారు ఏమి చేయలేదు మేమేందుకు చేస్తాం అని, గ్రామ పంచాయతీలో రుపాయి లేదు మేము ఎలా పనులు చేయలని చేతులు దులుపుకుంటారా.. ఇలా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో ఒకే కుటుంబానికి, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు సర్పంచ్‌లుగా ఉండటం. చేసిన పనులే మళ్లీ చేయడం, వచ్చే బడ్జెట్ వాటికే ఖర్చు చేయడం ఆనవాయితీగా మారింది. స్వతంత్రం వచ్చిన తర్వాత గ్రామపంచాయితి భవనాలు కూడా నిర్మాణం లేని గ్రామాలు ఇంకా ఉండటం మన పాలకుల పరిపాలనకు నిదర్శనం. ఇప్పటికైనా గ్రామాల అభివృద్ధి కోరుకునే పాలకులు రావలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదింటి కళ సాకారం

**- మండల పార్టీ అధ్యక్షుడు ఎం.మోతీలాల్ నాయక్**

**వెల్దండ జూలై 1 (జనంసాక్షి) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదింటి కళ సాకారం అవుతుందని ఆయన తెలిపారు. మంగళవారం చౌదర్ పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు లబ్దిదారులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని రంగాలలో ప్రజా అభివృద్ధి సాధ్యమవుతుందని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపీట వేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య,కొండల్ యాదవ్,జగన్,గోపాల్ నాయక్,మల్లేష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్**




**రాజాపూర్, జులై1(జనంసాక్షి) :** సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని జూలై 9 నాడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఈ ప్రభుత్వానికి డిమాండ్ పెట్టడం జరిగింది, నాలుగు లేబర్ కోడ్లను మోడీ ప్రభుత్వం రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పరేషా, అలివేలు,పద్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీ

**మక్తల్, జూలై 01 (జనంసాక్షి)**
మక్తల్ బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో దొంగతనాలు నిర్మూలించడానికి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మక్తల్ బస్టాండ్, బ్యాంక్‌ల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి, అమౌంట్ డిపాజిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కోరారు. మక్తల్ పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు మహేష్ పాల్గొన్నారు.



# వ్యక్తిత్వం, విద్యతోనే విజయం : జిల్లా జడ్జి శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**వ్యక్తిత్వం, విద్యతోనే విజయం యొక్క గొప్ప రహస్యం, నిజమైన ఆనందం. విద్య అనేది ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం అని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు నారాయణ పేట టౌన్ కిడ్స్ హెూమ్ మాంటి స్సోరి స్కూల్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద విద్యార్థుల కోసం అనేక స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. ఆయన బోధనలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. విద్య వ్యక్తిత్వ వికాసానికి మూలం, విద్యా ర్థుల కోసం స్వామి వివేకా నందపై నమూనా వ్యాసం తెలిపారు. విద్యను సమా జానికి సేవ చేయడానికి ఉప యోగించాలని, విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, తమ లక్ష్యాలను సాధించడానికి సంకల్పంతో పనిచేయాలని సూచించారు.అనంతరం అల్పాహారం విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కరెస్పాండ్ వరలక్ష్మి మాట్లా డుతూ ముందుగా న్యాయ మూర్తికి కృతజ్ఞతలు తెలి పారు..విద్యార్థులు అందరూ న్యాయమూర్తి చెప్పిన ప్రతి విలువైన సందేశాలు, మాటలు గుర్తించాలని అన్నారు.

# సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులకు న్యాయం చేయండి



**మల్దకల్ జులై 1(జనంసాక్షి)**
మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులకు పొగాకు కంపెనీగత నవంబర్ నెలచివరలో ముకేనా భారత్ సురేందర్ వీరు మా గ్రామానికి వచ్చి మేము పెద్ద పొగాకు బాగా దిగుబడి వస్తుందని అని చెప్పి ప్రతి పొగాకు బెలూన్లను చేస్తాం అలాగే నలుక పొగాకు కూడా కొంటాం అని చెప్పడం జరిగింది. ఈ పొగాకు మన ఏరియాలో లేదు అని రైతులు అడగగా మేము తిరుపతి నుంచి తెస్తాము అని చెప్పి ఒక ఎకరానికి ఒక మూట లేదా రెండు మూటలు 7000 రూపాయలు వసూలు చేయడం జరిగింది.ఒక పొగాకు బెలూన్లను,18000 నుంచి 19000 రేటు కొనుగోలు చేస్తాం ఇంకా కూడా ధర పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. మా గ్రామంలో కొన్ని పొగాకు బెలూన్లను, అవి గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఒక పొగాకు 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు కూలీలు పెట్టుకొని కుట్టడం జరిగింది.ఒకొక్క కూలి మనిషికి 30 నుండి 50 రూపాయల వరకు పొగాకు తోరణాలు కూలీలు కుడుతారు. ఒక ఎకరానికి ?4,0000 నుంచి 50 వేల రూపాయల వరకు ఖర్చు అయింది.రైతులకు,వారి యొక్క వైట్ వర్గం ఇవ్వడం జరిగింది.దీనికి సంబంధించి 5,320 రూపాయలు పట్టుకొని,మిగిలిన బ్యాలెన్స్ రైతు అకౌంట్ కు వేస్తున్నారు. కంపెనీ యజమాని సునీల్ తో చరవాణి ద్వారా మాట్లాడి వ్యాపారులు దళారులు అంత కలిసి రైతులనునిండా ముంచేస్తున్నారు.వారం రోజులు పొగాకు బెలూన్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున, కంపెనీ ముందర నిరసన చేస్తాము అని హెచ్చరించారు. పొగాకు బెంగుళూరులను వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.సద్దలోని పల్లి గ్రామ రైతులు పొగాకు కంపల్సరీ కొనుగోలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు రైతులు ఫిర్యాదు చేశారు.

# ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ జులై01 జనంసాక్షి**



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ జులై 1 నుంచి31వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణంకు భూమి పూజ

**శివ్వంపేట జూలై 1 జనంసాక్షి :** ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెద్దకొల్ల లింగం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివ్వంపేటలో మంగళవారం ఎమ్మార్పీఎస్ గద్దెనిర్మాణ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి బొజ్జ సైదుల్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించి 31 సంవత్సరంలో అడుగుపెట్టబోతున్న సందర్భంగా జులై 7న మండల కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీలను అన్ని కుల సంఘాలను కలుపుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, అగ్రవర్ణలను ఇలా అందర్నీ కలుపుకొని డప్పుల ర్యాలీతో ఈ జెండా పండుగ జరుపుకుంటామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, ఎర్ర పోచయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొడ్డు కుమార్, బం దెల శంకర్, మండల నాయకులు పెద్దకొల్ల నర్సింలు, రెడ్డిపల్లి రమేష్, చింతకింది భిక్షపతి చింతకింది పోచయ్య, ఎదుల్లాపూర్ సురేష్ మాదిగ, కట్ట మహేష్ మాదిగ, చిన్నగొట్టిముక్ల లింగంలు పాల్గొన్నారు.





# వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

**వనపర్తి టౌన్ జులై01 జనంసాక్షి**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన కార్యాచరణ తదితల అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆనతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా పి భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.వినోద్ సాగర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, పవన్ కళ్యాణ్, వెంకటేష్, కోశాధికారిగా నరసింహ, రామకృష్ణ, సహాయ కార్యదర్శిలుగా వీ.రవి సాగర్ , మహేష్, ప్రతాప్, కమిటీ మెంబర్లుగా గోవిందు, లక్ష్మి, సంతోష్, నాగరాజు, సత్యమ్మ, సరోజ, తదితరులు నూతన కమిటీగా ఎన్నిక కావడం జరిగింది. నూతన కమిటీకి పలు సంఘాల ఉద్యోగాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రామన్న పదవీ విరమణ



**మల్దకల్ జులై 1(జనంసాక్షి) :** మండల పరిధిలోని మంగళవారం ఎల్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పుట్టా రామన్న ఉద్యోగ పదవీ విరమణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది అని తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, పదవీ విరమణ తరువాత ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంలు నరేష్,మహేష్,కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ రెడ్డి, చాంద్ పాషా,ఉపాధ్యాయుడు భరత్,రవికిరణ్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకలకు చక్రధర్ గౌడ్ ఆర్థిక సహాయం

**నంగునూరు, జూలై 1(జనం సాక్షి) :** నంగు నూరు గ్రామంలో మొహరం వేడు కలకు అవసరమైన విద్యుత్ సామా గ్రి కొనుగో లుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ ఆర్థిక సహాయం చేశారు. మొహరం వేడుకలకు గాను అవసరమైన విద్యుదీకరణ (ఎల్ ఈ డీ విద్యుత్ దీపాలు, రంగుల విద్యుత్ దీపాలకు అవసరమైన విద్యుత్ సామాగ్రి) సామాగ్రి కావాలని మొహరం కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ వెంటనే నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ద్వారా అవసరమైన సామాగ్రి అందించారు. మొహరం పండుగ ఘనంగా జరపాలని, ఏమైనా అవసరం అయితే ఫోన్ చేయాలని చక్రధర గౌడ్ వారికి సూచించారు. మొహర్రం కమిటీ సభ్యులు చక్రధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్, కోల యాదగిరి, మహేశ్, అనరాజు, అప్పిస నర్సిములు, పల్లపు శేఖర్, యాట సాయిబాబు, అనరాజు మహేశ్, గౌరబోయిన భాస్కర్, కోల సాయిరాం, నర్సింహా రెడ్డి, మెతుకు రాజిరెడ్డి, అనరాజు తరుణ్, సోప్పరి సంజీవ్, పల్లపు భాను తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

**కొండాపూర్ జులై 1 (జనం సాక్షి):**
మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎల్.శ్రీధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యాభై వెలతో అవసరమయ్యే సౌకర్యాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోదరుడు జన్మదిన సందర్భంగా సురక్షిత మంచి నీటి యంత్రం,విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ మనిషి జీవనానికి అవసరమయ్యే మంచినీటి యంత్రంతో పాటు విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేయడం మంచి పరిణామం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యాభ్యాసానికి విద్యార్థులను ప్రోత్సహించేలా శ్రీకారం చుట్టడంపై శ్రీధర్ రెడ్డిని ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి,జంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

### మామిడి చెట్ల కొమ్మలు కత్తిరింపు చేయుటకు
## జూన్, జూలై నెలలు అనువైనవి

**- జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ అధికారి అక్బర్ బాషా**

**గద్వాల నడిగడ్డ, జులై 1 (జనం సాక్షి) :** రెత్కుతులు తమ మామిడి చెట్ల కొమ్మలు కత్తిరింపు చేయుటకు జూన్, జులై మాసములు అనువైన సమయమని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి అక్బర్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. మామిడి పంట సమృద్ధిగా పండాలంటే ప్రతి సంవత్సరము మామిడి కోత అనంతరం చెట్టుకు 15 రోజులు విశ్రాంతి ఇచ్చిన తదుపరి కొమ్మలు కత్తిరించవలెనని, ఇలా చేయడం వల్ల చెట్టు లోపలికి గాలి, వెలుతురు, సూర్యరశ్మి చెట్టు అంత బాగా సోకి మంచి కాపునిస్తుందని సూచించారు. చెట్ల నుంచి కాయలు కోసిన తర్వాత మిగిలిపోయిన తొడమలను కత్తిరించాలన్నారు. ఎండు కొమ్మలను చీడపీడలు ఆశించిన కొమ్మలను మొదటి వరకు కత్తిరించి కొనులకు బోర్డో మిశ్రమాన్ని లేదా కాపర్ యాక్సి క్లోరైడ్ పూ. కత్తిరించిన, చెట్ల కింద రాలిన ఎండు కొమ్మలను పోగు చేసి తగలబెట్టాలని సూచించారు. కొమ్మలు కత్తిరించేటప్పుడు జాగ్రత్తగా ఎదురు కొమ్మలను రంపంతో కోయాలనీ, పెద్ద కొమ్మలు కత్తిరించుటకు మోటర్ తో నడిచే రంపమును ఉపయోగించవలెనని, కొమ్మలను కత్తిరింపు చేయనప్పుడు 45 డిగ్రీస్ కోణంతో కత్తిరింపు చెయ్యవలయునని,కత్తిరింపు చేయునప్పుడు కొమ్మ క్రింది భాగం చీలకుండా చూసుకోవాలనీ, చిన్న చిన్న కొమ్మలను చేతి ద్వారా, కత్తిరింపు చేసే సికేచర్ ద్వారా చెయ్యవలయునని, పైన తెలిపిన విధంగా కొమ్మలు కత్తిరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అక్బర్ బాషా మామిడి తోట రైతులకు తెలిపారు.

## నూతన సీఐ,ఎస్ఐలకు ఘన సన్మానం

**- జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్**



**కొండాపూర్ జులై 1 (జనం సాక్షి):** కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరిలను సోమవారం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్,వారి అనుచర బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వరదలు వస్తే యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి

పంచాయతీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తహసిల్దార్ మండల నోడల్ అధికారిగా ఉంటారని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, విద్యుత్ శాఖ డి.ఈ శ్రీనివాస్, ఫైర్ శాఖ అధికారులు, కొత్తకోట సిఐ శివకుమార్, తహసిల్దార్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

**వరదలపై అధికారులు అప్రమత్తం**

**- తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్ష**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
వర్షాలు, వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీసీ హాల్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో వరదల ప్రవాహం, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కొత్త రేషన్ కార్డుల జారీపై సమీక్ష జరిపారు. ప్రస్తుతం సీజన్‌లో వరదల ప్రవాహ సమాచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

వరద నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కృష్ణా నదీ తీర ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల గురించి మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్లకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లాలోని నదుల ప్రవాహం మొదటి దశ ఎంత, ప్రమాద స్థాయి ఎంత అనే పూర్తి వివరాలను ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మూడో దశ భూ సేకరణ పనులు ఎంత వరకు వచ్చాయని, ఇంకా ఎన్ని ఎకరాల భూ సేకరణ చేపట్టాల్సి ఉందని అడిగారు. అధికారులు సమన్వయంతో భూ



సేకరణను పూర్తి చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులందరికీ కార్డులు వచ్చేలా చూడాలని తహసిల్దార్లకు ఆమె సూచించారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో రామచందర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కంపెనీ నిర్మాణ పనులు ఆపాలని నోటీసులు

**చిన్నశంకరంపేట: జులై 01( జనం సాక్షి)**
మండల పరిధిలోని చందంపేట గ్రామంలో గ్రామానికి 500 మీటర్ల దూరంలో కంపెనీ నిర్మాణాలు చేపడుతున్నారని సోమవారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో వినతి పత్రం మండల పరిధి చందంపేట గ్రామస్తులు అందించారు. గత నాలుగు రోజుల క్రితం ఈకంపెనీ మాకొద్దు అంటూ గ్రామస్తులు కంపెనీ గేటు ముందు ఆందోళన చేసిన విషయం విదిదమే. సోమవారం ప్రజావాణి దరఖాస్తుకు స్పందించిన ఎంపీవో గిరిజారాణి చందంపేట పంచాయతీ అధికారులతో పనులు నిలిపివేయాలని నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. పూర్తి విచారణ చేపట్టి జిల్లా పంచాయతీ అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.



# విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నసీమా సుల్తాన**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 1(జనంసాక్షి):**
విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నసీమా సుల్తాన అన్నారు. మంగళవారం నాడు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో జామెట్రీ బాక్సులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నసీమా సుల్తాన సెక్రెటరీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఉచితంగా పుస్తకాలు ,యూనిఫాంలు ఇతర మౌలికపరమైన వసతులు కల్పిస్తుంది చక్కటి వాతావరణం, స్కూల్ గ్రౌండ్ ఏ ప్రైవేట్ పాఠశాలలో లేని వసతులు మన దగ్గర ఉన్నాయని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికోసం శ్రమించినట్లు అయితే మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటాం అన్నారు. కలలు కనండి వాటిని నిజజీవితంలో సాకారం చేసుకోండి అని చెప్పారు ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధగా విని వాటిని అర్థమయ్యే రీతిలో చదవాలి అన్నారు. పిల్లలు సమయం దొరికిన ప్రతిసారి పుస్తకాలు చదివి కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. సునీత ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఎస్బిఐ ఆవిర్భవించి 70 సంవత్సరాలు పూర్తి అయిందని, నేను కూడా చిన్నప్పుడు గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్నానని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో శ్రమించి పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారు వారు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని కాబట్టి వారి యొక్క ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత మీపై వుందని అన్నారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం కొంత కార్పస్ ఫండ్‌ను సమాజ సేవ కోసం ఉపయోగిస్తుంది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా నాగర్ కర్నూల్ వారి సౌజన్యంతో జామెట్రీ బాక్సులను 230 మంది పదవ తరగతి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా నసీమ సుల్తానా విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి



చూడడం జరిగింది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ శర్మ చీఫ్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగర్ కర్నూల్, కె రవి కాంతారావు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగర్ కర్నూల్, శ్రీ రామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ , ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**రేగోడు, జూలై 1(జనం సాక్షి)**
పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా రేగోడు మండల పరిధిలోని కొత్వాన్ పల్లి గ్రామంలో సోమవారం నాడు తహసిల్దార్ దత్త రెడ్డి, ఎస్సై పోచయ్య పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో హొటల్లో రెండు గ్లాసుల పద్ధతిపై అవగాహన



నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని భంగం కలిగించిన వారు ఎవరైనా సరే చర్యలు తప్పవని అన్నారు. కులమతాలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఫిరోజ్, మాజీ ఎంపీటీసీలు నాగిరెడ్డి, నర్సింలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వైద్యుల పాత్ర కీలకం





## – సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్

**జడ్చర్ల, జులై 1 (జనం సాక్షి):** సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జడ్చర్ల డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను సీనియర్ సిటిజన్ ఫోరం, జడ్చర్ల లైన్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ సంపత్ కుమార్, ఐఎంఏ ఫౌండర్ డాక్టర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిసి రాయ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవ జరుపుకుంటున్నామని, వైద్యో నారాయణో హరి అనే నానుడి వాక్కుని ప్రతి ఒక్క వైద్యుడు పాటిస్తూ సమాజ సేవకు పాటుపడాలని, జబ్బు చేసి తమ వద్దకు వచ్చిన వారికి స్వస్థత చేకూర్చడమే లక్ష్యంగా సేవలు దించాలని కోరారు. ఐఎంఏ జడ్చర్ల అధ్యక్షులు డాక్టర్ సుజిత్ కుమార్, జడ్చర్ల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి. చంద్రరాయ్ వైద్య సేవలు నేటి యువ డాక్టర్లకు ఆదర్శప్రాయమని అన్నారు. ఐఎంఏ కోశాధికారి డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, భగవంతుడు ప్రజలకు ప్రాణమిస్తే ఆ ప్రాణాన్ని కాపాడే శక్తి వైద్యులకే ఉందని అన్నారు. ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ విజయలక్ష్మి, జెడిఎ సెక్రటరీ డాక్టర్ దినేష్ జవర్, డాక్టర్ మనుప్రియ, వైద్యులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, లైన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో



**మక్తల్, జులై 01 (జనంసాక్షి) :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్‌ను, గద్వాల్ డిహెచ్ ఎంఓ డాక్టర్ సిద్దులకు మెమొంటో, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షుడు బి గోపాలం మాట్లాడుతూ మన దేశంలో 1991 నుండి జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నా రని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన భారతరత్న పురస్కార గ్రహీత బీసీ రాయి 1882 జులై 1 జన్మించి, 1962 జులై 1న జయంతి వైద్యుల దినోత్సవంను జరుపుకుంటున్నామని తెలిపారు. వైద్యుల అంకితభావము, కరుణ, సానుభూతి, వ్యక్తిగత త్యాగాలు, ఆ విశ్రాంత కృషిని గౌరవించడానికి అంకితం చేయబడిందని బి.గోపాలం తెలిపారు. ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడేవారు డాక్టర్స్ అని, "వైద్యో నారాయణో హరి" అన్నారు. అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్, సంఘ సభ్యులు సూర్య ప్రకాష్, మల్లికార్జున్, కిష్టయ్య గౌడ్, సయ్యద్ మౌలానా, సిద్ధి లింగయ్య, అమ్రేష్, రమేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.

## దైవ సమానులు వైద్యులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

మరో దైవ సమానులు వైద్యులని సమాజంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించే వైద్య వృత్తి మహోన్నత మైనదని కరోనా విపత్కార పరిస్థితుల్లో తమ ప్రాణాన్ని సైతం లెక్క చేయక మెరుగైన వైద్యం నందించి ఎందరో ప్రాణాలను కాపాడిన దైవ దీశు లు వైద్యులని మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. మంగళవారం జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ గీత విశ్వనాథ్,



జనరల్ ఫిజిషియన్ గందె కార్తీక్ కుమార్ చిన్న పిల్లల వైద్య నిపుణులు సునీది గందె పూలమాల శాలువ జ్ఞాపికలతో సత్కరించి మిఠాయిలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వసంత్ కుమార్, సంగ నర్సింహులు రామకృష్ణ, కళ్యాణి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం




**మక్తల్, జూలై 01 (జనంసాక్షి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. పాలమూరు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్ అనుకొండ శ్రీనివాసులు సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 30 మంది గాను మహబూబ్‌నగర్ రామ్ రెడ్డి కంటి హాస్పిటల్ కు ఆపరేషన్ చేయించేందుకు తరలించామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కె అంజన్ ప్రసాద్, ఎలక్ట్ ప్రెసిడెంట్ సత్య ఆంజనేయులు, ఎలక్ట్ కోశాధికారి స్వాగత్ సత్యం, సభ్యులు మామిళ్ల పృథ్వీరాజ్, వైద్య సిబ్బంది ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు

**వెల్దండ జూలై 01 (జనంసాక్షి) :**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ సింధు ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా సేవలు అందిస్తూ ఎంతటి కొన్న ఊపిరితో ఉన్న యముడి సైతం లెక్కచేయకుండా పోరాడి ప్రాణాలు పోస్తారు అందుకే డాక్టర్లని మరో దేవుడిగా పిలువబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు



జంగిలి యాదగిరి, మండల పార్టీ సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్, గండికోటరాజు,బిట్టి చంద్రశేఖర్, మట్ట రఘు గౌడ్, బర్కం గణేష్, జోగు రవికుమార్,శ్రీను, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ జూలై 01 (జనంసాక్షి) :**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ సింధు ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా సేవలు అందిస్తూ ఎంతటి కొన్న ఊపిరితో ఉన్న యముడి సైతం లెక్కచేయకుండా పోరాడి ప్రాణాలు పోస్తారు అందుకే డాక్టర్లని మరో దేవుడిగా పిలువబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మండల పార్టీ సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్, గండికోటరాజు,బిట్టి చంద్రశేఖర్, మట్ట రఘు గౌడ్, బర్కం గణేష్, జోగు రవికుమార్,శ్రీను, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**సదాశివపేట జూలై 1(జనం సాక్షి)**

డాక్టర్స్ డే వేడుకలు సదాశివపేటలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ మంజీరా రైతు సమైక్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సేవలందిస్తున్న డాక్టర్లకు, వైశాఖ అధికారులకు శాలువలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వైద్యులు, సిబ్బంది అందించిన సేవలను గుర్తు చేశారు. డాక్టర్లు దేవునితో సమానమని అన్నారు. వైద్యుల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి రవి, ఉపాధ్యక్షులు పోలీస్ మహేష్ పాటిల్, సంగిశెట్టి, వెంకట్రావు, అర్జున్ రావు, జ్ఞానోబ బసవరాజ్, జైపాల్, వైద్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





## రైతులకు ఘన సన్మానం

**మఖ్తల్, జూలై 01 (జనంసాక్షి) :** ప్రపంచ వ్యవసాయ దినోత్సవ సందర్భంగా మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ మాట్లాడుతూ మక్తల్ మార్కెట్ కమిటీ ఎల్లవేళలా రైతులకు సహకారం అందించడానికి కమిటీ ఎప్పటికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. రైతు లేనిదే దేశం లేదు. మార్కెట్ కమిటీ యందు రైతులకు ఎటువంటి సమస్య ఉన్న మేము ముందుంటామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు, టీ నాగరాజు, రంజిత్ రెడ్డి, షాలం, ఫయాజ్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు






**వనపర్తి క్రైమ్ జులై 01 జనంసాక్షి**
నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, కె వెంకట్ గౌడ్, మాదారి భోజరాజు, జి వెంకటేష్,రామ్ చందర్, చిన్నమ్మ తామస్‌లు డీఎస్పీ వెంకటేశ్వరరావు,వనపర్తి టౌన్ ఎస్సై హరి ప్రసాద్,రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

## చేర్యాల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**చేర్యాల జులై 01 (జనంసాక్షి) :**
చేర్యాల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశం మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో జరిగిన సమావేశానికి మాజీ అధ్యక్షులు గుడాల రాజు అధ్యక్షతన నిర్వహించగా సమావేశంలో కార్యవర్గ సభ్యులు కలిసి నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా లింగంపల్లి బాబు, ఉపాధ్యక్షుడిగా వల్లూరి విజయ్, కార్యదర్శిగా మేడబోయిన రాజు, సహాయ కార్యదర్శిగా తౌటా సురేష్, కోశాధికారిగా యాట హరిబాబు, కార్యవర్గ సభ్యులుగా తాడూరి విష్ణు, మాదాసు నర్సింగరావు, భూమిగారి రాజేష్, ఆకుల రాజు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు మలిపెద్ది బాల్ లింగం, కర్క చంద్రారెడ్డి, ఇప్పకాయల పవన్, కోయినేని శ్రీనివాస్, కూరపాటి మధు, రామగల్ల రాజేష్, అంబదాస్, భాస్కర్, సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.



# నోటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- వైద్యుల దినోత్సవం సందర్భంగా గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరం**
**- తెలంగాణ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ అరవింద్**



**సిద్దిపేట బ్యూరో, జులై 1 (జనంసాక్షి)**
మన నోటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ అరవింద్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని గౌతమ్ పాఠశాలలో వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణా డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు గౌతమ్ పాఠశాలలోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను, బ్రష్, టూత్ పేస్టులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలని, కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చని తెలిపారు. దంతాలలో నొప్పి వస్తే అశ్రద్ధ చేయొద్దని, వెంటనే సంబంధిత సంత వైద్యులను సంప్రదించాలని సూచించారు. కొందరు నొప్పి వస్తే జాండుబామ్ పెడుతారని, అలా చేయడం ద్వారా మొఖమంతా వాపు వస్తుందని తెలిపారు. దంతాలతో పాటు చిగుళ్లను కూడా రక్షించుకోవాలని చెప్పారు. తిన్న వెంటనే నోరును శుభ్రం చేసుకోవాలని, ఉదయం, సాయంత్రం కచ్చితంగా బ్రష్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, వైద్యులు స్పందనరాణి, నవీన్, రమా, పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,రమేష్, షాదుల్లా, హనుమంతరెడ్డి, స్వప్న, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

**సిరి గద్దె దామోదర్ ఆధ్వర్యంలో**

## ఘనంగా పోగుల రాధాకృష్ణ పుట్టినరోజు



**చిన్న శంకరం పేట జులై 01 (జనం సాక్షి)**
సిరి గద్దె దామోదర్ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిటీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు పోగుల రాధాకృష్ణ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, పాముల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, మెదక్ జిల్లా అధ్యక్షులు ముల్కల సాయి ప్రసాద్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా నాయకులు రామ్ నరేష్, దత్తాత్రేయ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పల్లె రాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వాల్మీకి శోభారాణి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మద్రాపు నాగార్జున రావు, తదితర నాయకులు పోగుల రాధాకృష్ణకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండల ప్రధాన కార్యదర్శి పుట్టి అనిల్ కుమార్, మండల ఉపాధ్యక్షులు మంగలి లక్ష్మణ్ పుల్లగల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త జయప్రదం చేయండి



**గద్వాల నడిగడ్డ, జులై 1 (జనం సాక్షి)**
ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక రైతాంగ కలిసి చేస్తున్న సమయం జయప్రదం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా మండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య ,తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తీసివేసి 4 కోడ్లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదనీ, కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయించి వారి శ్రమను దోపిడి చేసి పెట్టుబడి దారులకు దోచిపెడుతున్నదనీ, కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి పంటలకు గిట్టుబాటు ధరలను పదుల సంఖ్యలో పెంచి రైతాంగానికి గొప్పలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నదనీ, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ వేల సంఖ్యలో పెంచి రైతాంగానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నదనీ, కార్మిక చట్టాలను పునరుద్ధరించి, రైతాంగానికి అన్ని పంటల ధరలను ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసు లను అమలు చేయాలని, వెంటనే 4 కోడ్‌లను రద్దుచేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, విద్యార్థులు మేధావులు ప్రజలు అందరూ కలిసి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద అన్ని ఎత్తిపోతల పథకాలకు చెరువులు కుంటలు తదితర వాటికి నింపాలనీ, ముఖ్యంగా జోగులాంబ గద్వాల జిల్లాలో నెట్టెంపాడు, ర్యాలంపాడు, ముచ్చోనిపల్లి, తాటికుంట, నాగర్ దొడ్డి, సంగాల, గుడి దొడ్డి తదితర ఎత్తి పోతల పథకాలను, చెరువులు, కుంటలను నీరును నింపిన తర్వాతనే మిగిలిన నీరును కిందికి వదలాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్,శంకర్ రెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటర్ బాగు చేయాలని సిపిఐ వినతి

**- స్పందించిన కార్యదర్శి**



**చేర్యాల జులై 01 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో గత మూడు నెలలుగా బోరు మోటర్ పాడై నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి మంగళవారం పంచాయతీ కార్యదర్శి పల్లె రజితకు గ్రామస్తులతో కలిసి నేతిపత్రం అందజేశారు. 1,2వ వార్డులో సుమారు వంద కుటుంబాలకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించగా వెంటనే స్పందించిన కార్యదర్శి రజిత వాటర్ మోటర్ ను రిపేర్ చేయించి తాగునీరు అందించారు. వారు స్పందించి సమస్య పరిష్కరించడం పట్ల గ్రామస్తులు, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫర్టిలైజర్ డీలర్లకు ఈ పాస్ మిషన్ల పంపిణీ

**కొల్చారం, జులై 1 (జనం సాక్షి):**
నర్సాపూర్ రైతు వేదికలో కొల్చారం మండలానికి సంబంధించిన ఫర్టిలైజర్ డీలర్లకు మంగళవారం కొత్త ఈపాస్ మెషిన్ జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, వ్యవసా య అధికారి టెక్నికల్ హర్ష, కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఫర్టిలైజర్స్ దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.



# బడిబాట విజయవంతం

**- డ్రాప్‌అవుట్ ఎన్రోల్మెంట్‌పై దృష్టి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 1 (జనం సాక్షి):** బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, డ్రాప్‌అవుట్ ఎన్రోల్మెంట్‌పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యా ,వైద్యం, పౌరసరఫరాల శాఖల ప్రగతిపై సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్యతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, డ్రాప్ అవుట్, ఎన్రోల్మెంట్‌పై దృష్టి సారించాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు విషయంలో చర్యలు తీసుకోవాలి అన్నారు. సోలార్ కిచెన్స్ ఏర్పాటు చేయడంలో భాగంగా పూర్తి వివరాలతో సమగ్ర కార్యచరణ రూపొందించాలని, టెన్త్ పాస్ ఆయన పిల్లలు ఇంటర్మీడియట్‌లో ఇంటర్ పాస్ అయిన పిల్లలు డిగ్రీలో ఎన్రోల్మెంట్ చేయాలని, అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకం సమగ్రంగా అమలు చేయాలని, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా యాక్షన్ ప్లాన్ తయారుచేసి సంవత్సరానికి రెండుసార్లు ఆర్‌బిఎస్‌కే ద్వారా సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు,వంట చేసే సిబ్బందికి, వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సీఎంఆర్ డెలివరీ విషయంలో పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రగతిని సాధించాలన్నారు. అన్ని సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ పరిశుభ్రంగా తయారు చేయాలని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ,వేడి ఆహార పదార్థాలు వడ్డించాలన్నారు. తప్పనిసరిగా అన్నం కూరలపై మూతలు ఉండాలన్నారు. ఫుడ్ ఇంచార్జ్ తప్పనిసరిగా రుచి చూసిన తర్వాత వడ్డించడం అనేది జరగాలన్నారు. అలా జరిగిన పక్షంలో మెనూ నాణ్యత పరిశీలించడంతోపాటు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా నివారించవచ్చని తెలిపారు. ఫుడ్ టెస్టింగ్ విషయంలో రిజిస్టర్ ఏర్పాటు చేసి వంట రుచి చూసిన వారి వివరాలను తప్పనిసరిగా రాయలన్నారు సంక్షేమ పాఠశాలల్లో స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు కిచెన్‌కు ఉపయోగించే సామాగ్రి, కూరగాయలను భద్ర పరచి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. టెండర్ ద్వారా హాస్టల్కు సరఫరా చేసే వస్తువులు నాణ్యత లోపిస్తే రిటన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, బి డబ్ల్యు ఓ హైమావతి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ఇతర సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి రక్షించే దేవుళ్లు డాక్టర్లు

- చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శ్రీను
- యశోద ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం
- డాక్టర్స్ డే సందర్భంగా చేర్యాలలో భారీ ర్యాలీ



**చేర్యాల జులై 01 (జనంసాక్షి) :** తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి రక్షించే దేవుళ్ళు డాక్టర్లు మాత్రమేనని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శీను అన్నారు. చేర్యాల పట్టణంలో సీడీఏ (చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని మంగళవారం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో అక్షర ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు చేర్యాల గాంధీ సెంటర్ నుండి విద్యార్థులు, పట్టణ ప్రజలు, నాయకులతో డాక్టర్లు హనుమాన్ టెంపుల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి డాక్టర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల సిఐ ఎల్. శ్రీను హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన జీవితాలలో ఆగం చేసుకోవద్దని సూచించారు. ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్త పడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచనలు చేస్తూ డాక్టర్లు తన వ్యాపారం నడవడం ముఖ్యం కాదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఆగిపోయే ఊపిరిని నిలిపే ప్రత్యక్ష దైవం,ఆపద సమయంలో కూడా నిస్వార్థంగా సేవలు అందిస్తూ తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తూ సమాజ శ్రేయస్సు కోసమే బతుకే డాక్టర్ లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై పీ.నీరేష్,చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ప్రొహిబిషనరీ ఎస్ఐ సమత, యశోద హాస్పిటల్ కోర్డియాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్, చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, బాలకిషన్, సతీష్, సిద్దిపేట ఆర్థోపెటిక్ డాక్టర్ మేక శ్రీకాంత్, స్థానిక నాయకులు, పుర్మ ఆగంరెడ్డి, దాసరి కళావతి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, అందె బీరయ్య, మేడిశెట్టి శ్రీధర్, అందె అశోక్, మేక మల్లేశం,



పుర్మ వెంకట్ రెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్ రావు, తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్, బుట్టి సత్యనారాయణ, ఎండి జహురుద్దీన్, ఈరి భూమయ్య, అల్లం శ్రీనివాస్, తాటికొండ సదానందం, చందా శ్రీకాంత్, ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు తౌట రామాంజనేయులు, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.







# ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండండి

**- జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ**

**వీపనగండ్ల, జులై (జనం సాక్షి ) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ఆశ వర్కర్ల ప్రభుత్వం గా ఉండాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు నీళ్లను వేడి చేసుకుని తాగాలని, దోమల బారి నుండి వ్యాధులు సంక్రమించకుండా ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సలహా ఇచ్చారు. ఆసుపత్రి సిబ్బంది మాత శిశు సంరక్షణ గురించి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు హేమ వర్ధన్, శ్వేత, కరుణా శ్రీ, కవిత, సిహెచ్‌ఓ దయామని, విజయ్ కుమారి, రాఘవేందర్, ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# రైతు అకౌంట్ నుండి డబ్బులు స్వాహా...!

**- తమ అకౌంట్ నుండి ఎవరో డబ్బులు డ్రా చేసి తనకి ఇవ్వలేదని పోస్టుమాస్టర్‌కు బాధితుడు ఫిర్యాదు**

**మానవపాడు, జులై 1 (జనం సాక్షి )** పీఎం కిసాన్ పథకంలో రైతు అకౌంట్లో జమైన డబ్బులను పోస్ట్ ఆఫీస్‌లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు స్వాహా చేసిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే మానోపాడు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డికి గత కొన్ని ఏండ్లుగా పిఎం కిసాన్‌కు సంబంధించిన డబ్బులు పోస్ట్ ఆఫీస్ అకౌంట్‌లో జమ అయ్యాయి. కొన్ని డబ్బులు తన అకౌంట్ నుండి ఎవరో డ్రా చేసి తనకు ఇవ్వలేదని పోస్ట్ ఆఫీస్‌కి వెళ్లి పోస్టుమాస్టర్ రామ్నాథ్ రెడ్డికి ఫిర్యాదు చేశాడు. మొత్తం 19 సార్లు పీఎం కిసాన్ డబ్బులు అకౌంట్ లో జమ అయితే... నాకు మాత్రం కేవలం ఆరుసార్లు మాత్రమే అకౌంట్ నుండి బిపిఎం ఇచ్చాడని, మిగతా డబ్బులు ఇవ్వలేదని వాపోయాడు. స్పందించిన పోస్ట్మాస్టర్ వెనువెంటనే.. అకౌంట్ ను పూర్తిగా పరిశీలించారు. కేవలం రెండుసార్లు మాత్రమే ఔట్సోర్సింగ్ ఉద్యోగి డబ్బులు డ్రా చేసి తీసుకెళ్లినట్టు మా విచారణలో తేలడంతో వాటిని పరిశీలించుటకు జిల్లా అధికారులకు సమాచారం అందించమన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

# ఆపద కుటుంబాలకు అండగా ఉంటా : సీవీఆర్

**శివ్వంపేట జూలై 1 జనంసాక్షి:** ఆపదలో ఉండే కుటుంబాలకు తాను అండగా నిలుస్తానని శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కొత్తగమ్ములోల నాగమ్మ సోమవారం మరణించారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన సొంత నిధుల నుంచి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు దంతాన్ పల్లి గ్రామ సీవీఆర్ యూత్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

